క్లుప్తంగా

పీజీటీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కోడేరు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న ఇంగ్లిష్ పీజీటీ పోస్టుకు ఈనెల 26 నుంచి 28వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రాఘవేంద్ర బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒక పోస్టు ఖాళీగా ఉండటంతో నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్: 9885765688 లో సంప్రదించాలని కోరారు.

చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

కందనూలు: సగరుల రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీను అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో సగర సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న ఓ ఫంక్షన్‌హాల్ సగరుల రాజకీయ చైతన్య సదస్సు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. సగరులు రాజకీయంగా ఎదగాలన్నారు. అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు అల్లంరాముడు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొల్ల బాబుసాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ములశ్రీను సగర, మండల అధ్యక్షుడు పార్వతయ్య సగర, అతినారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో నిందితుడికి జైలు శిక్ష

కల్వకుర్తి రూరల్: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన నాగనూలు పవన్‌ను బుధవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.100లు జరిమానా విధించినట్లు ఎస్‌ఐ మాధవరెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కల్వకుర్తి రూరల్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆమనగల్ అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జగన్మోహన్ అన్నారు. వాసవీ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో తయారు చేసిన సీడ్ బాల్స్‌ను బుధవారం క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్ అటవీశాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా బాదం రాఘవేందర్ మాట్లాడుతూ చెట్లుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన కోరారు. డిస్ట్రిక్ ఆఫీసర్ గుగ్గిళ్ల శంకర్, జోన్ చైర్మన్ చిదిరే శ్రీనివాస్, కోశాధికారి మాచిపెద్ది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి



లింగాల: దివ్యాంగులకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని దివ్యాంగుల సాధన కమిటీ బుధవారం పలు శాఖల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. చత్తీస్‌ఘడ్, తమిళనాడు, రాజస్తాన్ రాష్ట్రాలలో అమలవుతున్నట్లుగా రాష్ట్రంలో అమలు చేయాలని దివ్యాంగులు కోరుతున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం కమిటీ అధ్యక్షుడు ఆవంచ దేవేందర్, మండల అధ్యక్షుడు జబ్బార్, కోశాధికారి హుస్సేన్, చందులాల్, రాజు, చంద్రయ్య, లక్ష్మణ్, దేవేందర్, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట: స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని బుధవారం స్థానిక సంస్థల సాధన కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ మధుసూదన్‌గౌడులకు వినతిపత్రం అందజేశారు. రాజశేఖర్, శంకర్, గణేష్ కుమార్, ఆంజనేయులు, రవీందర్ గౌడ్, సైదులు పాల్గొన్నారు.

కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్‌కు నివాళి



కోడేరు: కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్‌కు బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట సీపీఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి రవి మాట్లాడుతూ అచ్యుతానందన్ మృతి సీపీఎంకు తీరని లోటన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, నర్సింహ, లక్ష్మయ్య, రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం పడిగాపులు!

- దుకాణాల ఎదుట రైతుల క్యూలైన్లు
- వర్షాలు పడడంతో పెరిగిన డిమాండ్
- జడ్చర్ల, నవాబ్‌పేటలో రైతులు ఆందోళన

బల్మూర్/జడ్చర్ల: ఓ వైపు కురుస్తున్న వర్షాలు.. మరో వైపు పంటలు ఏపుగా పెరిగేందుకు కావలిసిన యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువుల కొరత ఉన్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి జడ్చర్ల నియోజకవర్గంలో నెలకొంది. యూరియా, ఎరువుల కోసం సంబంధిత దుకాణాల ఎదుట, సింగిల్ విండో కార్యాలయాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. రోజుల తరబడి యూరియా కోసం ఎదురు చూస్తున్నా దొరకక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. బుధవారం జడ్చర్ల, నవాబ్‌పేటలో యూరియా కోసం దుకాణాల ఎదుట రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. తిండి తిప్పలు మాని యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. బాదేపల్లిలో యూరియా కోసం దుకాణాల నిర్వాహకులు టోకెన్లు ఇచ్చినా స్టాకు లేకపో వడంతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నా రు. యూరియా కోసం ఓ వైపు ఎదురు చూస్తుంటే లోపల వ్యాపారులు కుమ్మక్కై యూరియాను బ్లాక్ లో అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒ క్కో రైతుకు రెండు బస్తాల యూరియా మాత్రమే ఇవ్వడంతో తమకు కావలిసినంత యూరియా దొ రకడం లేదని రైతులు పేర్కొంటున్నారు. పత్తి పంటతో పాటు



కొండనాగుల పీఏసీఎస్ గోదాము వద్ద క్యూలో ఉన్న రైతులు

మొక్కజొన్న, కంది తదితర పంటలకు యూరియా అవసరం ఎక్కువగా ఉంటోంది. ఇప్పటికైనా యూరియా సకాలంలో సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

కొరత కాదు జాప్యమే..

యూరియా కొరత లేదని, కేవలం జాప్యమేనని జడ్చర్ల మండల వ్యవసాయ అధికారి గోపినాథ్ తెలిపారు. జడ్చర్ల మండలానికి దాదాపు 3వేల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను ఇప్పటికే వేయి మెట్రిక్ టన్నులకు పైగా యూరియా వచ్చిందన్నారు. సింగిల్ విండో ద్వారా కూడా యూరియాను పంపిణీ చేస్తున్నామన్నారు.

యూరియా కోసం రైతుల బారులు

ఒక వైపు ప్రభుత్వం యూరియా కొరత లేదని ప్రకటిస్తున్న క్షేత్రస్థాయిలో రైతన్నలకు తిప్పలు తప్పడం లేదు. యూరియా కోసం రైతులు ఉదయం 8:00 గంటల నుంచే బల్మూర్ మండలంలోని కొండనాగుల పీఏసీఎస్ గోదాము వద్ద బారులు తీరారు. పీఏసీఎస్‌కు మంగళవారం 1100 బస్తాల యూరియా రాగా బుధవారం 500 మంది వరకు రైతులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఒక్కో రైతుకు మూడు బస్తాల చొప్పున మాత్రమే పంపిణీ చేయడంతో సరిపడా యూరియా దొరకపోవడంతో నిరాశతో వెళ్లిపోయారు. బుధవారం మరో 900 బస్తాల యూరియా గోదాముకు వచ్చిందని సీఈఓ రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు.



నవాబుపేటలో ..

రెండు రోజులుగా పడిగాపులు..



యూరియా కోసం పొద్దున వచ్చాను. ఏ దుకాణం కాడి కి వెళ్లినా అయిపోయిందన్నారు. ఉన్న దుకాణం వ ద్దనేమో రైతులు నిండా ఉ న్నారు. రెండు రోజులుగా యూరియా కోసం ఎదురు చూస్తున్నాను. 8 ఎకరాలలో మొక్కజొన్నపంట సాగు చేశాను. సకాలంలో యూరి యా వేయక పోతే పైరు ఏపుగా పెరిగే పరిస్థితి లేకుండా పోతుంది.

– కృష్ణయ్య, రైతు, పెద్దపల్లి

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం



వర్షాలు అనుకూలంగా కురుస్తున్నాయి. పంటలకు యూరి యా వేస్తే మంచి దిగుబడి వచ్చే ప రిస్థితి ఉంది. 4 ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. రెండు మూడు రోజులుగా యూరియా కోసం ప్రయత్నిస్తు న్నాం. అయినా ఎక్కడా యూరియా దొరకడం లేదు.

– అనంతయ్య, రైతు, లింగంపేట

విద్యాసంస్థల బంద్ విజయవంతం

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యింది. విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా తెరిచిన పాఠశాల, కళాశాలలను ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మూయించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీరీయింబర్స్‌మెంట్, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, పెంట్లవెల్లి, కల్వకుర్తి, వంగూరు, చారకొండ, వెల్దండ, ఊర్కొండ, బిజినేపల్లి, తాడూరు, తెలకపల్లి, తిమ్మాజిపేట, ఉప్పునుంతల, బల్మూరు, మన్ననూరు, అమ్రాబాద్, లింగాల, దోమలపెంటలలో విద్యార్థులు తరగతులను బహిష్కరించారు.



నాగర్‌కర్నూల్‌లో తరగతి గదులను బహిష్కరిస్తున్న విద్యార్థులు

చెక్కుల పంపిణీ

కోడేరు: మండలంలోని గుండ్యావాల్యనాయక్ తండాకు చెందిన కాట్రావత్ నార్యనాయక్‌కు రూ.20 వేలు, లావుడ్య లచ్య రూ.17500లు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజీ ఎంపీటీసీ పార్వతి, వెంకటస్వామి చెక్కులను బుధవారం తండాలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో తుకారం, భాస్కర్, తులసీరాం, రాంలాల్, గోపాల్ , గాంధీ, చంద్రు, మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

అమ్రాబాద్: ప్రభుత్వం ఉపాధ్యాయులకు పీఆర్సీని ప్రకటించి సీపీఎస్‌ను రద్దు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదులో భాగంగా బుధవారం మద్దిమడుగులో ప్రత్యేక పూజలు నిర్వహించి పదర, అమ్రాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ గౌరవ అధ్యక్షుడు బిచ్యానాయక్, లాల్‌సింగ్, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

ఊర్కొండ: మండల కేంద్రంతో పాటు ఊర్కొండపేట శివారులోని గుట్టలపై బుధవారం విద్యుత్‌శాఖ విజిలెన్స్ డీఈ కామేశ్వరరావు, కల్వకుర్తి విద్యుత్ శాఖ ఏడీ శంకరయ్యతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీసుకున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. గుట్టలపై ఎవరైనా అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈ సాయన్న గౌడ్, లైన్ ఇన్‌స్పెక్టర్లు వరప్రసాద్, శ్రీనివాసులు లైన్‌మెన్‌లు విజయేందర్, శేఖర్ విద్యుత్ సిబ్బంది పురుషోత్తం, వాల్యా నాయక్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

యూనిఫామ్స్ పంపిణీ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని నార్లాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల, మొలచింతపల్లి ఆశ్రమ పాఠశాల, అమరగిరి, ప్రజలకు, కొల్లాపూర్ గిరిజన బాలికల వసతి గృహం విద్యార్థులకు నైస్ ఫౌండేషన్ హైదరాబాద్ ప్రతినిధులు బుధవారం యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు,గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

పెండింగ్‌లో కేసులు ఉండొద్దు

చారకొండ: పెండింగ్‌లో కేసులు ఉండకుండా చూడాలని వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. పలు రికార్డులను, సీసీ కెమెరాల పనితీరులను పరిశీలించారు. ఇటీవల నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హెచ్‌సీలు శ్రీశైలం గౌడ్, తిరుమల్ రావు, సిబ్బంది ఉన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



పెద్దకొత్తపల్లి: మండలంలోని మరికల్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు బుధవారం విద్యుత్ శాఖ అధికారులు స్థల పరిశీలన చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా విద్యుత్ సరఫరా చేస్తామని కన్‌స్ట్రక్షన్ ఏడీఏ మాధవి తెలిపారు. గ్రామానికి 33/11కేవీ నూతన సబ్‌స్టేషన్ మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు, మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఏఈ కవిత, ఎండీ ఇస్మాయిల్, పంచాయతీ కార్యదర్శి పవన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

చారకొండ: స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కోరారు. బుధవారం మండల కేంద్రంలో కేఆర్‌కే ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, నూనత రేషన్‌కార్డులు, రైతు భరోసా, రుణమాఫీ, ఆరోగ్య శ్రీ పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీవైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ జెడ్పీటీసీ బీముడు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ గుర్వయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్, మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, డీసీసీ కార్యదర్శి మహేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జైపాల్, నాయకులు గణేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, నాగేంద్ర, సత్తార్, శంకర్ గౌడ్, అంజయ్య, దశరథం, సహదేవ్, కొండల్ గౌడ్, నర్సింహరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బీసీ రిజర్వేషన్లకు సహకరించాలి

అచ్చంపేట: బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల కల్పించాలానే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీ వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకష్ణకు అచ్చంపేట బీసీ సంఘం నేతలు వినతి పత్రం అందజేశారు. కౌన్సిలర్ గౌరీ శంకర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్, కొండూరు శేఖర్, బాలరాజు, బొడ్డుపల్లి రమేష్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బీసీ సంఘం నేతలు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించాలి

కందనూలు: ప్రతి విద్యార్థికి పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించాలని ఏఎంఓ షర్ఫుద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రంథాలయ నిర్వహణ, గ్రంథాలయం ఏర్పాటు కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ నిర్వహించారు. అన్ని మండలాల నుంచి 57 కాంప్లెక్స్‌లలో ఇద్దరు చొప్పున 114 మంది ఉపాధ్యాయులు పాల్గొని శిక్షణ పొందారు. కార్యక్రమంలో డీఆర్పీలు మణికంఠరావు, రఘురామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మహిళలను వేధిస్తే చర్యలు

కల్వకుర్తి రూరల్: కంపెనీలలో పని చేస్తున్న మహిళలను వేధిస్తే చర్యలు తప్పవని షీ టీం సీఐ శంకర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని సూర్యలత కాటన్ మిల్, సూర్యజ్యోతి కాటన్ మిల్లులో పనిచేస్తున్న మహిళలకు మానవ అక్రమ రవాణా టీం, షీటీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు మొబైల్ ద్వారా వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గుర్తు తెలియని లింక్స్ వస్తే వాటిని తొందరపడి ఓపెన్ చేయొద్దన్నారు. అత్యవసర సమయంలో 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కృష్ణయ్య, జానకిరాములు, శ్రీనివాస శర్మ, శేఖర్ గౌడ్, రమణ, శ్రీనివాస్ యాదవ్, సప్తగిరి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో నూతన కోర్సులు

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో ఆరు నూతన కోర్సులు ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ జయమ్మ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నాలజీస్, సీఎన్‌సీ మ్యాచింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్స్ తోపాటు ఎలక్ట్రిషన్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు సెల్: 8096402785, 8500461186 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ జయమ్మ కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

అచ్చంపేట: ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కొర్ర శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం అచ్చంపేట తహసీల్దార్ సైదులకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్ బిల్లులు క్లియరెన్స్ చేయాలని, పీఆర్సీ, డీఏ బకాయిలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు రాములు, మండల అధ్యక్ష కార్యదర్శులు సూర్య, హన్మ మండల నాయకులు రామకష్ణ, స్వామిలాల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు విక్రయించొద్దు

తిమ్మాజిపేట: రైతులకు నాసిరకం విత్తనాలు, క్రిమి సంహారక మందులు విక్రయించొద్దని ఏఓ కమల్‌కుమార్ సూచించారు. మండలంలోని ఆవంచలో ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్‌వరాలు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఆయన సిబ్బంది, డీలర్లు ఉన్నారు.

రోడ్డు నిర్మించాలి

కొల్లాపూర్ రూరల్: నార్లాపూర్‌లో ఉన్న ఎస్సీ శ్మశాన వాటికకు రోడ్డు నిర్మించాలని దండోరా నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గ్రామాన్ని వారు సందర్శించారు. మండలంలోని పలు గ్రామాలో ఎస్సీ శ్మశాన వాటికలకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేవని కుమార్, రామ్, వెంకటస్వామి, రాముడు, కృష్ణ, ఉన్నారు.

మండల అభివృద్ధిపై మంత్రి అశ్రద్ధ



పెంట్లవెల్లి: మండల అభివృద్ధిపై మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రద్ధ వహించడం లేదని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని పలు కాలనీలలో ఆయన పర్యటించారు. ఆయకట్టు రైతులతో కలిసి చెరువులోకి నీరు వెళ్లే ప్రధాన కాల్వను పరిశీలించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న చిన్న కాల్వలకు కూడా మరమ్మతు చేయడంతో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. చవుట చెరువును అభివృద్ధిని చేసిన ఘటన బీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. అనంతరం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేష్, మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు, బ్రహ్మయ్య, అబ్దుల్‌హుస్సేన్, పల్లెనాగరాజు, యాగప్ప, అబ్దుల్‌రఫీ, మంతటిరాజు, బాలరాజులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు ఫిర్యాదు

కల్వకుర్తి రూరల్: వెల్దండ మండలం కొట్రలో వచ్చే నెల 2,3,4 తేదీలలో చెన్నకేశవ స్వామి దేవాలయం ఉత్సవాలకు ప్రారంభమవుతాయని ఉత్సవాలకు నీరటి జంగయ్య కుటుంబాన్ని దూరం చేసేందుకు కొందురు కుట్ర చేస్తాన్నారని వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ శ్రీను నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఆంజనేయులు, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

లింగాల: విద్యార్థినిలకు అందిస్తున్న అల్పాహారం, భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని బుధవారం ఎంఈఓ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం పరిసరాలను, వంట గది, తరగతి గదులను పరిశీలించారు. వర్షాకాలం కావడంతో పరిశుభ్రత పాటించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు అంశాలకు సంబంధించి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఓ శారద పాల్గొన్నారు.

నోట్ బుక్‌లు పంపిణీ

వెల్దండ: మండలంలోని కొట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం దాత వల్లపురెడ్డి జంగారెడ్డి విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు, జామెట్రిబాక్స్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. 10వ తరగతిలో ఉత్తమ మార్కులను సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు రూ.10వేల నగదు అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రేమకుమారి, రామారావు, విజయ, తార్య, ప్రభావతి, సరిత, జహంగీర్, రఘు, నందన్, సీఆర్‌పీ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

పెద్దకొత్తపల్లి: బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని బీజేపీ మండల అధ్యక్షుడు పరశురామ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ మేకల శివ, ప్రధాన కార్యదర్శి పిల్లి నాగరాజు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ప్రవీణ్‌యాదవ్, తిరుమల్‌యాదవ్, కోట్ల సుధాకర్‌రావు, బాలకృష్ణ, బీజేవైఎం నాయకులు లింగస్వామి పాల్గొన్నారు.

విధుల బహిష్కరణ

కొల్లాపూర్: పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు బుధవారం విధులు బహిష్కరించారు. నాలుగు నెలలుగా తమకు వేతనాలు చెల్లించడం వాపోయారు. గురువారం సీపీఆర్‌ఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎంపీడీఓ భాస్కర్, ఎంపీఓ నాగరాజుకు వినతిపత్రాలు అందజేశారు.

మహాలక్ష్మి పథకానికి రూ.6,700 కోట్లు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి రూరల్: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రభుత్వం రూ.6,700 కేటాయించిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ఉచిత బస్సు ప్రయాణం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుభాషిని అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయన్నారు. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించిన స్ట్రీట్ వెండర్ షాపులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు మాజీ సభ్యుడు బాలాజీ సింగ్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు గుమ్మకొండ రాములు, ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, భూపతిరెడ్డి, గోలి సురేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

లింగాల: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర బృందం సభ్యులు బాల మురళి, రాధిక కోరారు. మండలంలో కేంద్ర బృందం పర్యటన రెండో రోజు వల్లభాపూర్ పంచాయతీ పరిధిలో బుధవారం పర్యటించారు. గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న మురుగు కాల్వలు, ఇంకుడు గుంతలు, వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాలను, కుల వృత్తుల పనులను పరిశీలించారు. ఐక్య సంఘాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీడీ శ్రీనివాసులు, ఏపీఓ ఇమాం అలీ, ఏపీఎం శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, టీఏలు, సీసీలు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తాం

కొల్లాపూర్: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేస్తామని బీజేపీ మండల అధ్యక్షులు కేతూరి నారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మండల నాయకులు సమావేశం అయ్యారు. స్థానిక ఎన్నికలపై చర్చించారు. పార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శేఖర్‌గౌడ్, మండల ఇన్‌చార్జ్ పదిర భీమేష్, నాయకులు రాజశేఖర్, జగపతిరావ్, సాయిప్రకాష్, సాలాకర్, పాండు, శివయాదవ్, కల్పనారెడ్డి తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

పెద్దకొత్తపల్లి: ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ రమేష్‌కు 26 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. మహేష్‌బాబు, గౌస్‌పాష, మల్లయ్య, లక్ష్మిపతి, లత, శర్మదిబేగం, శివ, పాల్గొన్నారు.

మొక్కలను కాపాడుకుందాం

తిమ్మాజిపేట: వనమహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను కాపాడుకుందామని ఎంపీడీఓ లక్ష్మీదేవి కోరారు. మండలంలోని మన్యనాయక్ తండాలో బుధవారం మొక్కలు నాటుతున్న కూలీలతో ఆమె మాట్లాడారు. కూలీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంతకు ముందు మరికల్ గ్రామ సమీపంలో మొక్కల పెంపకం కేంద్రంలో పలు రకాల మొక్కలను పరిశీలించారు. ఆమె వెంట ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

వెల్దండ: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ కురుమూర్తి పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బస్టాండ్‌లో మరమ్మతు పనులు



పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్‌కు బుధవారం అధికారుల మరమ్మతు చేపట్టారు. జేసీబీతో రాళ్లను తొలగించారు. ఆర్టీసీ సూపరింటెండెంట్ నజీర్, అఖిల్‌బాషా, రహీం, తిరుపతయ్య, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

తెలకపల్లి/తాడూరు: కల్వకుర్తి పట్టణంలో ఆగస్టు 1, 2వ తేదీల్లో నిర్వహించే సీపీఐ జిల్లా మూడో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం మండలంలోని గట్టురాయిపాకులలో మండల కార్యదర్శి రవీందర్ విడుదల చేశారు. తాడూరులో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు వార్ల వెంకటయ్య మాట్లాడారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

